mundadugu 18 18-06-2024 01:25 Page 1

మంగళవారం

18-6-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 2 సంచిక: 3 పేజీలు: 5 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

# ఘోర రైలు ప్రమాదం

- పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్‌లో రెండు రైళ్లు ఢీ
- ప్రమాదంలో 15 మంది మృతి
- సుమారు 60 మందికిపైగా గాయాలు




ముందడుగు పశ్చిమ బెంగాల్

పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ జిల్లాలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఈ ఘోర రైళ్ల ప్రమాదంలో ఇప్పటి వరకూ 15 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 30 మందికిపైగా గాయపడినట్లు సమాచారం. రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అస్సాంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సెల్డాకు బయల్దేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును న్యూజల్‌పాయ్ గుడి జంక్షన్ సమీపంలోని రంగపాని స్టేషన్ వద్దకు రాగానే అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తేనే తెలుస్తోంది ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో. ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.

### పలు రైళ్లు దారి మళ్లింపు..

రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. ఘటన సమాచారం అందుకున్న బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. అక్కడ జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్‌ఎఫ్ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. రైల్వే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.



## సంవత్సరంలో జరిగిన రైలు ప్రమాదాలు

రైలు ప్రమాదం జరిగితే ప్రాణనష్టం ఎక్కువే

వివరాలు 4లో



భారతదేశపు మొట్టమొదటి ఐపి69-రేటెడ్ సూపర్-రగ్డ్ మాన్‌సూన్-రెడీ ఫోన్

వివరాలు 4లో




## తెలంగాణలో 28 మంది ఐపీఎస్‌లు బదిలీ


వివరాలు 3లో




## సమయము చూడని సమరమిది..

వివరాలు 5లో

## తెలంగాణలో ఈ నెల 23 వరకు వర్షాలే



ముందడుగు తెలంగాణ

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 23 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు గాలులతో వర్షం కురుస్తుందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలతో పాటు సిద్దిపేట, సంగారెడ్డి, భువనగిరి, కొత్తగూడెం, ఖమ్మంతో పాటు పలు జిల్లాలతో పాటు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి.

## విద్యార్థుల బ్యాగులు తనిఖీ చేయాల్సిందే

డ్రగ్స్ నిర్మూలన దృష్ట్యా సహకరించాలి
నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య



ముందడుగు హైదరాబాద్

విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్ నిర్మూలనకు యాజమాన్యాలు సహకరించాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల స్కూల్ బ్యాగులను 100శాతం తనిఖీ చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. బ్యాగుల్లో ఈ-సిగరెట్స్, గంజాయి, లిక్కర్ బాటిళ్లు ఉంటున్నాయని, అందుకే తప్పని సరిగా రోజూ వారి బ్యాగులు తనిఖీ చేయాలన్నారు. విద్యాసంస్థల్లో కొంతమంది సీనియర్లు జూనియర్లను డ్రగ్స్ కోసం ఉపయోగించుకుంటున్నారని, దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. యాంటి డ్రగ్ కమిటీలు పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. పాఠశాల యాజమాన్యాలు ఒక రిటైర్డ్ పోలీస్‌ను రిక్రూట్ చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర యువత భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ముందడుగు
మంగళవారం, 18-6-2024, హైదరాబాద్



## జార్కండ్‌లో మళ్లీ పేలిన తూటా

- మావోయిస్టులకు భద్రతా బలగాలకు ఎదురుకాల్పులు
- నలుగురు మావోయిస్టులు మృతి

ముందడుగు జార్కండ్

జార్కండ్‌లో పశ్చిమ సింఘ్‌భమ్ జిల్లాలో మావోయిస్టులకు భద్రతా బలగాలకు ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనా స్థలంలో పెద్దమొత్తంగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ అశుతోశ్ శేఖర్ చెప్పారు. ఆప్రాంతంలో గాలింపు ఇంకా కొనసాగుతున్నదని తెలిపారు. శనివారం ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లా అబూజ్‌మడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు చనిపోయిన విషయం తెలిసిందే. నారాయణ్‌పూర్, కొండగావ్, కాంకేర్, దంతేవాడ డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, ఐటీబీపీ 53వ బెటాలియన్, బీఎస్‌ఎఫ్ 135వ బెటాలియన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ క్రమంలో శనివారం ఉదయం పెద్ద సంఖ్యలో సాయుధులుగా ఉన్న మావోయిస్టులు తారసపడి జవాన్లపై మెరుపు వేగంతో కాల్పులు జరిపారు. దీంతో భద్రతా దళాలు తేరుకుని ఎదురు కాల్పులు ప్రారంభించాయి. ఇరువర్గాల మధ్య సుమారు రెండు గంటలపాటు కాల్పులు చోటు చేసుకున్నాయి. కాసేపటికి జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే దట్టమైన అటవీ మార్గంలోకి పారిపోయారు. కాల్పుల విరమణ తర్వాత జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఎదురు కాల్పుల్లో మృతి చెందిన 8 మంది మావోయిస్టుల్లో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. ఒక ఇన్‌సాస్ రైఫిల్, 303 రైఫిల్, బీజీఎల్ లాంచర్‌తోపాటు ఆయుధ వస్తు సామగ్రిని భారీగా జవాన్లు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టుల కాల్పుల్లో ఒక ఎస్టీఎఫ్ జవాన్ మృతి చెందగా, మరో ఇద్దరు ఎస్టీఎఫ్ జవాన్లు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## జులై 1 నుంచి దేశంలో కొత్త నేర చట్టాలు

ముందడుగు జాతీయం

దేశంలో జులై 1 నుంచి కొత్త నేర చట్టాలు అమల్లోకి వస్తాయని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. జులై 1 నుంచి భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అనే మూడు చట్టాలు భారతీయ శిక్షాస్మృతి (1860), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్(1872), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (1973) స్థానంలో అమలుచేయనున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈ మూడు చట్టాల్లో పలు నూతన విధానాలను ప్రవేశపెట్టినట్లుగా ఆయన తెలిపారు. వీటిపై బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (బీపీఆర్‌డీ), జ్యుడీషియల్ అకాడమీలు, జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు అధికారులకు శిక్షణ ఇస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలోని నేర న్యాయవ్యవస్థకు ఈ మూడు చట్టాలు కీలకమైనవని మంత్రి వ్యాఖ్యానించారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అనే మూడు కొత్త చట్టాలను గత ఏడాది పార్లమెంటు ఆమోదించగా 2023 డిసెంబర్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు.

## వధువును వెతికిపెట్టనందుకు
# మ్యాట్రిమోనీకి జరిమానా

**డబ్బులు తీసుకొని విఫలమయ్యారని ఆరోపణ**
**సేవలో లోపం ఉందన్న వినియోగదారుల కోర్టు**

ముందడుగు కేరళ



కేరళలోని ఒక జిల్లా వినియోగదారుల కోర్టు మ్యాట్రిమోనీకి షాకిచ్చింది. ఒక వ్యక్తికి వధువును కనుగొనడంలో విఫలమైనందుకు మ్యాట్రిమోనీ సైట్‌ను బాధ్యులను చేయడమే కాకుండా దానికి రూ. 25,000 జరిమానా కూడా విధించింది. అంతే కాకుండా బాధితుడి ఖర్చు మొత్తాన్ని వడ్డీతో సహా తిరిగి ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసు కేరళలోని ఎర్నాకులంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. తనకు వధువును వెతకిపెడతామన్న హామీని నెరవేర్చడంలో మ్యాట్రిమోనీ సైట్ విఫలమైందని బాధితుడి ఫిర్యాదుదారు ఆరోపించారు. దీంతో.. కేరళ మ్యాట్రిమోనీలో సేవ లోపం ఉందని.. కోర్టు మ్యాట్రిమోనీకి ఫోరమ్ ఆర్డర్ జారీ చేశారు. బాధితుడు కోర్టును సంప్రదించకముందు.. సోషల్ మీడియాలో తనలాంటి మ్యాట్రిమోనీ సైట్‌ల బాధితుల నుండి అభిప్రాయాన్ని సేకరించారు. తన కేసుకు మద్దతుగా ఫిర్యాదుదారు సమర్పించిన వినియోగదారు కోర్టు ప్రజాభిప్రాయాన్ని వాస్తవంగా తీసుకుంది. 2018లోనే కేరళ మ్యాట్రిమోనీ సైట్‌లో తన బయోడేటాను రిజిస్టర్ చేశానని బాధితుడు తెలిపాడు. ఈ క్రమంలో.. కేరళ మ్యాట్రిమోనీ ప్రతినిధులు అతని ఇంటిని సందర్శించారు. అతను సంభావ్య వధువుతో సరిపోలడానికి మూడు నెలల ఫీజు రూ. 4,100 చెల్లించాలని అతనిని కోరారు. 2019 జనవరిలో ఆ ఫీజు చెల్లించానని.. ఆ తర్వాత మ్యాట్రిమోనీని సంప్రదించడానికి ప్రయత్నిసే స్పందించలేదని ఫిర్యాదుదారు తెలిపారు. చివరకు విసుగు చెందిన ఫిర్యాదుదారు తన ఫీజును తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినియోగదారుల ఫోరం కోర్టులో ఫిర్యాదు చేశాడు.

## పోలీసులు రాజ్‌భవన్ విడిచి వెళ్లండి

ముందడుగు పశ్చిమ బెంగాల్

- తన ఆదేశాలను పట్టించుకోవడం లేదని అసహనం
- పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనంద బోస్ ఆగ్రహం



కోల్‌కతా పోలీసు సిబ్బంది పనితీరుపై పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనంద బోస్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే వారిని కార్యాలయం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించారు. బాధితులతో కలిసి తనను కలిసేందుకు వచ్చిన సువేందు అధికారిని పోలీసులు అడ్డుకోవడమే అందుకు కారణమని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల అనంతరం జరిగిన హింస బాధితులతో (దాదాపు 200 మంది) కలిసి రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష (భాజపా) నేత సువేందు అధికారి ఇటీవల రాష్ట్ర గవర్నర్ సి.వి.ఆనంద బోస్‌ను కలిసేందుకు వెళ్లారు. అయితే.. ఆయనను అక్కడున్న పోలీసు సిబ్బంది అడ్డుకున్నారు. రాజ్‌భవన్ వెలుపల 144 సెక్షను అమలులో ఉన్నందున గుంపుగా రావడాన్ని అనుమతించమని తేల్చి చెప్పారు. గవర్నర్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంటు కూడా తీసుకున్నానని.. బాధితులకు న్యాయం చేయాలని కోరేందుకే వచ్చామని ఎంత చెప్పినా వినిపించుకోలేదు. గంటసేపు ఎదురుచూసినా లోనికి అనుమతించలేదు. ఈ వ్యవహారం తన దృష్టికి రావడంతో పోలీసుల తీరుపై గవర్నర్ మండిపడ్డారు. తన ఆదేశాలను వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. వారు ఇక్కడ ఉంటే తాను సురక్షితంగా ఉన్నానన్న భావన కలగడం లేదన్నారని సమాచారం. దీంతో తక్షణమే పోలీసు సిబ్బంది సహా ఇన్‌ఛార్జి అధికారిని రాజ్‌భవన్ ప్రాంగణాన్ని విడిచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రాజ్‌భవన్ ఉత్తర ద్వార సమీపంలో ఉన్న ఔట్‌పోస్టును 'జన్ మంచ్' (ప్రజావేదిక)గా మార్చేందుకు ఆనంద్ బోస్ యోచిస్తున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.

3 LOCAL NEWS ప్రాంతీయ వార్తలు
ముందడుగు
మంగళవారం, 18-6-2024, హైదరాబాద్

# తెలంగాణలో 28 మంది ఐపీఎస్‌లు బదిలీ

ముందడుగు తెలంగాణ

తెలంగాణ రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 28 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు అధికారుల్ని డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించింది.

- జగిత్యాల ఎస్పీగా అశోక్‌కుమార్
- సూర్యాపేట ఎస్పీగా సన్‌ప్రీత్‌సింగ్
- హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే
- జోగులాంబ గద్వాల ఎస్పీగా టి. శ్రీనివాసరావు
- ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా రుత్‌రాజ్
- సీఐడీ ఎస్పీగా విశ్వజిత్ కంపాటి
- కుమురంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా డీవీ శ్రీనివాసరావు
- బాలానగర్ డీసీపీగా కె.సురేశ్ కుమార్
- మహబూబ్‌నగర్ ఎస్పీగా జానకి ధరావత్
- సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా హర్షవర్ధన్
- శంషాబాద్ డీసీపీగా బి. రాజేశ్
- మేడ్చల్ జోన్ డీసీపీగా ఎన్.కోటిరెడ్డి
- వికారాబాద్ ఎస్పీగా కె.నారాయణరెడ్డి




- నల్గొండ ఎస్పీగా శరత్ చంద్రపవార్
- సికింద్రాబాద్ రైల్వే ఎస్పీగా చందనా దీప్తి
- వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమా
- యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా సాయి చైతన్య
- హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీగా సాధన రష్మి పెరుమాళ్
- డిచ్‌పల్లి ఏడో బెటాలియన్ కమాండెంట్‌గా రోహిణి ప్రియదర్శిని
- మంచిర్యాల డీసీపీగా ఎ. భాస్కర్
- జనగామ వెస్ట్ జోన్ డీసీపీగా బి.మహేంద్ర నాయక్
- టీజీఎస్పీ రెండో బెటాలియన్ (యాపలగూడ ఆదిలాబాద్) కమాండెంట్‌గా నితికా పంత్



## పార్టీ మార్పుపై హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు

### బ్రేకింగ్స్, వ్యూస్ కోసం తప్పుడు ప్రచారం
### మీడియా సంస్థలపై మండిపాటు

ముందడుగు హైదరాబాద్

బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు తాను పార్టీ మారబోతున్నట్లుగా జరుగుతున్న ప్రచారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అనంతరం పార్టీ మారనున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. సోషల్ మీడియాతో పాటు బ్రేకింగ్స్, వ్యూస్ కోసం పలు మీడియా సంస్థలు తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. తాను కాంగ్రెస్‌లోకి చేరుతున్నట్లుగా కొందరు రాస్తే.. బీజేపీలో చేరబోతున్నట్లుగా మరికొందరు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాబోతున్నానంటూ ఇంకొందరు తమకు నచ్చినట్లుగా రాసుకుంటూ వెళ్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇలాంటి వార్తల కారణంగా నేతల క్రెడిబిలిటీ దెబ్బతింటుందని.. ఇకపై తన విషయంలో తప్పుడు వార్తలు ప్రచారం చేయడం మానాలని ఆయన హితవు పలికారు. తన క్రెడిబిలిటీని, పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హరీశ్‌రావు హెచ్చరించారు. ఏదైనా ఉంటే తనతో మాట్లాడి నిజానిజాలు తెలుసుకున్న తర్వాతే వార్తలు రాయాలని సూచించారు.

### ఆత్మహత్యా యత్నం

దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై ఓ మహిళ(25) ఆత్మ హత్యా యత్నానికి పాల్పడింది. కేబుల్ బ్రిడ్జి పై నుంచి దుర్గం చెరువులోకి దూకడానికి యత్నించిన మహిళను మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు కాపాడారు. అప్పటికే తాను నిద్రమాత్రలు మింగానని పోలీసులకు తెలపడంతో వెంటనే వారు స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. ప్రేమ వ్యవహారమా? లేక కుటుంబ కలహాల అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ఆత్మహత్యాయత్నానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

- ముందడుగు హైదరాబాద్

# మినీ స్విమ్మింగ్ పూల్‌గా ట్రాక్టర్ ట్రాలీ

ముందడుగు ఉత్తరప్రదేశ్

ఉక్కపోత నుంచి ఉపశమన ప్రయత్నాలు



దేశంలోని ఉత్తరభారతంలో కొన్ని రాష్ట్రాల్లో భానుడు మండిపోతున్నాడు. రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతున్నాయి. దీంతో ప్రజలు అల్లాడుతున్నారు. ఉక్కపోత నుంచి ఉపశమనం కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. మొన్న ఓ యూట్యూబర్ కారులోనే మినీ స్విమ్మింగ్ పూల్‌ను ఏర్పాటు చేసి చిక్కుల్లో పడిన విషయం తెలిసిందే. తాజాగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన కొందరు ఏకంగా ట్రాక్టర్ ట్రాలీని మినీ స్విమ్మింగ్ పూల్‌గా మార్చేశారు. అమ్రోహాకి చెందిన కొందరు వ్యక్తులు ట్రాక్టర్ ట్రాలీని స్విమ్మింగ్ పూల్‌లా మార్చేశారు. నీరు లీక్ అవ్వకుండా ట్రాలీని మొత్తం ఓ మందపాటి పట్టతో కవర్ చేశారు. అందులో నీళ్లు నింపి చిన్నారులు, కొందరు యువత స్విమ్మింగ్ చేస్తూ కనిపించారు. నీటిలో మునుగుతూ ఉక్కపోత నుంచి ఉపశమనం పొందుతూ కనిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

Pincode India's Infinity Store
Akshayakalpa Organic · VIJETHA · PRAVARSHA DAIRY · PROVILAC · Godavari Cuts · BALAJI GRAND BAZAR

# ఫోన్‌పేకు చెందిన పిన్‌కోడ్ యాప్‌లో ప్రముఖ లోకల్ బ్రాండ్ స్టోర్లు

ముందడుగు హైదరాబాద్

విజేత సూపర్ మార్కెట్స్, బాలాజీ గ్రాండ్ బజార్, అక్షయ రథ్లు ఇప్పుడు తమ యాప్‌లో అందుబాటులో ఉన్నాయని ఫోన్‌పేకు చెందిన భారతదేశపు స్టోర్ ఫస్ట్-కామర్స్ యాప్ పిన్‌కోడ్ నేడు ప్రకటించింది. ఈ భాగస్వామ్యం అనేక రకాలైన కిరాణా సరకులు, తాజా పండ్లు, కూరగాయలు, డెయిరీ ఉత్పత్తులు, ఇతర నిత్యావసర వస్తువులను పిన్‌కోడ్ యాప్‌లో తీసుకువస్తుంది. విజేత సూపర్ మార్కెట్స్, బాలాజీ గ్రాండ్ బజార్ అనేవి హైదరాబాద్ లోని తరతరాల దుకాణాలుగా 5000కు పైగా ఉత్పత్తులను అందిస్తున్నాయి. ఈ భాగస్వామ్యం గురించి పిన్‌కోడ్ సిఈఓ వివేక్ లోచబ్ మాట్లాడుతూ, "హైదరాబాద్ లోని స్థానిక దిగ్గజ దుకాణాలు పిన్‌కోడ్ యాప్‌లోకి రావడం మాకెంతో ఉత్సాహంగా ఉంది. ఇది మా కస్టమర్లకు షాపింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తుంది. కస్టమర్లు తమ ఇళ్ల నుండే తమ అభిమాన బ్రాండ్లను సులభంగా అందుకునే వీలు కల్పించడంతో పాటు, పిన్‌కోడ్ లాంటి నమ్మకమైన భాగస్వామితో ఈ బ్రాండ్లు తమ డిజిటల్ ఉనికిని కూడా విస్తరించుకుంటున్నాయి. ఈ భాగస్వామ్యం నగరం మొత్తంలోనూ తమ సేవలను విస్తరించుకునేందుకు వాటికి వీలు కల్పిస్తాయి అని అన్నారు.

mundadugu 18 18-06-2024 01:25 Page 4



ముందడుగు
మంగళవారం,
18-6-2024,
హైదరాబాద్


# సంవత్సరంలో జరిగిన రైలు ప్రమాదాలు

## రైలు ప్రమాదం జరిగితే ప్రాణనష్టం ఎక్కువే

ముందడుగు ప్రత్యేకం







మన దేశంలో చాలా మంది రైలు ప్రయాణం అంటే ఇష్టపడుతారు. రైల్లోనే ఎక్కువ ప్రయాణాలు చేస్తారు. బస్సు, ఫ్లైట్ టికెట్లతో పోలిస్తే రైలు టికెట్ తక్కువగా ఉండటం ఒక కారణమైతే, రైలు ప్రయాణం చాలా కంఫర్టబుల్ గా ఉండటం మరొక కారణమని చెప్పవచ్చు. రోడ్డు మార్గంతో పోలిస్తే, రైలు మార్గంలో ప్రమాదాల శాతం కూడా తక్కువ. అయితే, రైలు ప్రమాదం జరిగితే గనక చాలా పెద్ద డ్యామేజ్ తో పాటు ప్రాణనష్టం కూడా సంభవించే అవకాశం ఉంది. 2023 నుండి ఇండియాలో రైలు ప్రమాదాలు ఎక్కువగా జరిగాయి. తాజాగా సోమవారం పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 15మంది మరణించగా 60మందికి గాయాలయ్యాయి. డార్జిలింగ్ వద్ద కాంచన గంగా ఎక్స్ ప్రెస్ రైలును గూడ్స్ రైలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

### ఇండియాలో 2023 నుండి జరిగిన ఘోర రైలు ప్రమాదాలు ఇవే :

**బాలాసోర్ ట్రాజెడీ :**

ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో మూడు రైళ్లు ఒకదానిపై ఒకటి పట్టాలు తప్పటంతో ఘోర ప్రమాదం జరిగింది, ఈ ప్రమాదంలో దాదాపు 300 మంది మరణించగా 900 మందికి పైగా గాయాలయ్యాయి. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ బహనాగ బజార్ స్టేషన్‌లో గూడ్స్ రైలును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఇది ఇండియన్ రైల్వే హిస్టరీలోనే అత్యంత ఘోర రైల్వే వైపత్తులలో ఒకటి.

**ఆంధ్రప్రదేశ్ రైలు ప్రమాదం:**

అక్టోబర్ 2023లో విశాఖ - పలాస, విశాఖ - రాయగడ ప్యాసింజర్ రైళ్లు ఢీకొన్న ఘటనలో 14మంది మరణించగా పలువురికి గాయాలయ్యాయి.

**బక్సర్ రైలు ప్రమాదం :**

బీహార్‌లోని బక్సర్ జిల్లాలో అక్టోబర్‌లో 12506 ఆనంద్ విహార్ టర్మినల్-కామాఖ్య జంక్షన్ నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ కి సంబంధించిన ఆరు కోచ్‌లు పట్టాలు తప్పడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురు మరణించగా 70 మందికి పైగా గాయాలయ్యాయి.

**లక్నో-రామేశ్వరం భారత్ గౌరవ్ రైలులో అగ్ని ప్రమాదం:**

ఆగస్ట్ 2023లో, మధురై జంక్షన్‌లో ఉన్న లక్నో-రామేశ్వరం భారత్ గౌరవ్ రైలులో మంటలు చెలరేగడంతో దాదాపు 10 మంది మరణించారు. ఈ అగ్ని ప్రమాదంలో 20 మందికి పైగా గాయాలయ్యాయి.

**మధుర EMU రైలు ప్రమాదం :**

సెప్టెంబరు 2023లో, మధురలోని షకుర్ బస్తీ నుండి ఒక EMU రైలు పట్టాలు తప్పటంతో ఈ ప్రమాదం జరిగింది.

# విద్యుత్ బిల్లులను సొంత డబ్బులతో చెల్లించాలి

- మంత్రులకు, అధికారులకు ఆదేశాలు
- అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ కీలక ప్రకటన

- ముందడుగు అస్సాం



వచ్చే నెల నుంచి రాష్ట్రంలోని ఉన్నతస్థాయి ప్రభుత్వ ఉద్యోగులు తమ విద్యుత్ బిల్లులను సొంత డబ్బులతో చెల్లించుకోవాల్సి ఉంటుందని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కీలక ప్రకటన చేశారు. అదేవిధంగా తాను, చీఫ్ సెక్రటరీ జులై 1 నుంచి ఈ నిబంధనను అనుసరిస్తామని తెలిపారు. 'రాష్ట్రంలో గత 75 ఏళ్లుగా మంత్రులు, ప్రభుత్వ సీనియర్, సచివాలయ అధికారుల నివాసాలకు సంబంధించిన విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుంది. ప్రజలు చెల్లించే ట్యాక్స్ సొమ్ముతో ప్రభుత్వ అధికారులకు విద్యుత్ బిల్లులు చెల్లించే వీఐపీ సంస్కృతికి ముగింపు పలుకుతున్నాము. నేను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జులై 1 నుంచి మా విద్యుత్ బిల్లులను మేమే చెల్లించడాన్ని ప్రారంభిస్తాం. ప్రభుత్వ ఉద్యోగులంతా వారి విద్యుత్ వినియోగానికి సంబంధించిన బిల్లులను కూడా చెల్లించాల్సి ఉంటుంది' అంటూ హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. ఈ విధానాన్ని అనుసరిస్తే విద్యుత్ బోర్డుకు వచ్చే నష్టాలను నివారించవ చ్చున్నారు. బదులుగా వారు విద్యుత్ ఛార్జీలను పెంచాల్సిన అవసరం ఉండబోదంటూ ఆయన పేర్కొన్నారు. అస్సాంలోని గువాహటిలో ఉన్న రాష్ట్ర సెక్రటేరియేట్ కాంప్లెక్స్ లో జరిగిన ఓ వేడుకలో 2.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల గ్రిడ్ - కనెక్ట్ రూఫ్ టాప్, గ్రౌండ్ - మౌంటెడ్ సోలార్ పీవీ సిస్టమ్ ను, జనతా భవన్ సోలార్ ప్రాజెక్టును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సోలార్ పవర్ ను దశలవారీగా వినియోగించుకోవాలని సూచించారు. కాలేజీలు, యూనివర్సిటీల్లో సౌర విద్యుత్తు వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు.

# భారతదేశపు మొట్టమొదటి ఐపి69-రేటెడ్ సూపర్-రగ్డ్ మాన్‌సూన్-రెడీ ఫోన్

ముందడుగు హైదరాబాద్




ఒప్పో ఇండియా F27 Pro+ 5Gని పరిచయం చేస్తుండగా, ఇది దేశంలోని మొట్టమొదటి ఐపి66, ఐపి68 మరియు ఐపి69-రేటెడ్ సూపర్-రగ్డ్, మాన్‌సూన్-రెడీ స్మార్ట్‌ఫోన్. OPPO F27 Pro+ డస్క్ పింక్ మరియు మిడ్‌నైట్ నేవీ అనే రెండు రంగులలో అందుబాటులోకి రాగా, 128GB స్టోరేజ్ వేరియంట్ రూ.27,999కు మరియు 256+దీ వేరియంట్ రూ.29,999కు లభిస్తుంది. స్మార్ట్‌ఫోన్ ఒప్పో పూర్తి-పరికర రక్షణ పరిష్కారాన్ని కలిగి ఉంది- ఇది డ్యామేజ్ ప్రూఫ్ 360-డిగ్రీ ఆర్మర్ బాడీ-ఇది పరికరాన్ని నీటి చుక్కలు మరియు గీతలు నుంచి కాపాడుతుంది. ఇది నాలుగు సంవత్సరాల మన్నికను అందించే 5,000ఎంఏహెచ్ బ్యాటరీ కూడా దీనిలో ఉంది. దీని విడుదల సందర్భంలో ఒప్పో ఇండియా ప్రొడక్ట్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ సావియో డిసౌజా మాట్లాడుతూ, "ఒప్పో F27 Pro+ 5G ఎల్లప్పుడూ ప్రయాణంలో ఉండే వినియోగదారుల అవసరాలను తీరుస్తూ, వారితో కొనసాగే మన్నికైన స్మార్ట్‌ఫోన్‌గా వర్షం లేదా సూర్యరశ్మి నుంచి రక్షణ కల్పిస్తుంది. ఐపి66, ఐపి68 మరియు ఐపి69-రేటింగ్‌లు మూడింటిని కలిగిన ఏకైక స్మార్ట్‌ఫోన్‌గా, ఇది మరియు దుమ్ము మరియు నీటితో జరిగే డ్యామేజ్‌ను నివారించేలా అత్యధిక ప్రమాణాలను కలిగి ఉంది అన్నారు.

5 MOVIE NEWS సినిమా

ముందడుగు

మంగళవారం,
18-6-2024,
హైదరాబాద్



## మిస్టర్ బచ్చన్ షురూ..

దర్శకుడు హరీష్ శంకర్, రవితేజ కలయికలో రూపొందుతోన్న మూడవ మిస్టర్ బచ్చన్ చిత్రం విడు దలకు చేరువ అవుతున్న తరుణంలో తాజాగా 'మిస్టర్ బచ్చన్' సినిమాకి సంబంధించి 'షో రీల్' పేరిట ఒక వీడియో విడుదల చేశాయి చిత్ర వర్గాలు. దీనిని బట్టి స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్గా సినిమాని తీర్చిదిద్ది నట్టు తెలుస్తోంది. స్వతహాగా రచయిత అయిన హరీష్ నుంచి మంచి మాస్ డైలాగులు ఆశిస్తారు అభిమానులు. అయితే ఈ 'షో రీల్'లో డైలా గులు ఉండవని ముందుగానే తెలియజేసిన ఆయన, తనదైన శైలి టేకింగ్తో ఆకట్టుకు న్నారు. మిక్కీ జే మేయర్ నేపథ్యం సంగీతం కూడా సన్నివేశాలకి బలం చేకూర్చేలా ఉంది. హిందీలో అజయ్ దేవగణ్ నటించిన 'రెయిడ్' చిత్రా నికి రీమేక్ గా రూపొందు తున్న ఈ సినిమాని పీపుల్స్ మీడియా పతాకంపై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఆదాయపన్ను శాఖ అధికా రిగా రవితేజ, ప్రతినాయకుడిగా జగపతి బాబు కనపడనున్న ఈ సినిమాతో కథానాయిక భాగ్య శ్రీ బోర్సె తెలుగు తెరపైకి రానున్నారు. ఈ సినిమాకి మూలం అయిన హిందీ 'రెయిడ్' చిత్రానికి ప్రస్తుతం సీక్వెల్ తెరకెక్కు తుండగా, నవంబర్లో దానిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు నిర్మాతలు.

## అది చాలా పెద్ద బాధ్యత..

బహుముఖ ప్రజ్ఞా వంతురాలిగా పేరొందారు శృతిహాసన్. ఒక్క విషయంలో మాత్రం అందుకు నేను తగిన వ్యక్తిని కాదంటూ తేల్చి చెప్పారు. విషయానికొస్తే.. కమల్ హాసన్ బయోపిక్ తీయాల్సి వస్తే ఆ చిత్రానికి మీరు దర్శకత్వం వహించే అవకాశముందా? అనే ప్రశ్న ఇటీవల శృతికి ఎదురైంది. దీనిపై ఆమె స్పందిస్తూ "దర్శ కత్వం అనేది చాలా పెద్ద బాధ్యత. ఎన్నో విభాగాలను కలుపుకుంటూ చేయాల్సి ఉంటుంది. నాన్న కథ ఎంద రికో స్ఫూర్తినిచ్చేదే అయినా దానికి నేను దర్శకత్వం వహించలేను. పరిశ్రమలో ఎందరో మేటి దర్శకులు ఉన్నారు. వాళ్ళయితే ఇంకా అద్భుతంగా ఈ సినిమా చేయగ లరు. ఒకవేళ నేను తీస్తే అది పక్షిపాతంగా ఉంటుందేమో" అంటూ సున్ని తంగా బదులిచ్చారామె. గతేడాది 'వాల్తేర్ వీరయ్య', 'వీర సింహారెడ్డి', 'సలార్ : సీజ్ ఫైర్' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన శృతి హాసన్, ప్రస్తుతం 'డెకాయిట్ : ఎ లవ్ స్టోరీ', 'సలార్: శౌర్యంగ పర్వం', 'చెన్నై స్టోరీ' చిత్రాలతో బిజీగా ఉన్నారు.





## సమయము చూడని సమరమిది..

ఇటీవల విడుదలైన 'కల్కి 2898 ఏడీ' ట్రైలర్లో ప్రభాస్ పలి కిన మాట అందిరికీ గుర్తుండే ఉంటుంది. దీనితో సినిమాలో ఆయన పాత్ర తీరు తెన్నులను కొంతవరకు పరి చయం చేశారు దర్శక నిర్మాతలు. కాగా సోమవారం మధ్యాహ్నం విడుదలైన 'భైరవ యాంథమ్' లిరికల్ వీడియోలోని "నేనా నువ్వా అంటే.. నాకు ముఖ్యం నేనంట. గెలుపు జెండాలే నా దారంట. మనసు ఉన్నా గాని లేదంట. మెదడు మాటే నే వింటా. మాయదారి లోకంలో ఇంతే ఇంతే నేనంట" అనే పదబంధాలతో మొత్తంగా కథానాయకుడు భైరవ పాత్ర స్వభావాన్ని తెలియజేశారు. ఈ గీతానికి రామజోగయ్య శాస్త్రి, కుమార్ల సాహిత్యం సమ కూర్చగా, స్వరకర్త అయిన సంతోష్ నారాయణన్, గాయకులు దిల్జీత్ దోశాంజ్, దీపక్ బ్లూ లతో కలిసి పాడారు. ఇన్నాళ్ళు సినిమా కోసం వేచియుంచిన 'కల్కి' బృందం ఇప్పుడు సినిమాలోని ఒక పాట కోసం గత రెండు రోజులుగా ప్రేక్షకులను ఎదురు చూసేలా చేశారు. ట్రైలర్ లో చూపించినట్టు కొత్త ఆరంభం కోసం జరిగే యుద్ధాన్ని ఉద్దేశిస్తూ "సాహస మంత్రమే నా జవ జీవము.. సమయము చూడని సమరమిది" అంటూ సాగే ఈ గీతం ఒక్కసారి వినగానే లోలోపల ప్రతిధ్వనించేలా ఉంది. ఈ సినిమాలో నాలుగు పాటలు ఉ ండనున్నట్టు తెలుస్తోంది.



## ఫిబ్రవరి నుంచి ఎఫ్ 4?

ప్రేక్షకులను నవ్విం చడం ఎలాగన్నది దర్శకుడు అనిల్ రావిపూడికి బాగా తెలుసు. స్టార్ హీరోలతో సినిమా చేస్తున్నా అందులో తనదైన వినోదం ఉండేలా చూసుకుంటారాయన. ప్రస్తుతం వెంకటేశ్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియే షన్స్ సంస్థలో 58వ చిత్రంగా రానున్న ఈ సినిమా 2025 సంక్రాంతికి తెరమీదికి రానుంది. ఈ సినిమా పనులు ముగియ గానే 'ఎఫ్' సినిమాని అనిల్ అరంభించనున్నట్టు సమాచారం. ఆ ఏర్పాట్లు ఇప్పటికే మొద య్యాయని పరిశ్ర వర్గాలు న్నాయి. 'ఎఫ్2', 'ఎఫ్3' చిత్రాలలో వరుణ్, వెంకటేశ్ కలిసి వినోదాలు పంచగా మూడో భాగం కోసం మరో ప్రముఖ కథానాయుడు రంగంలోకి దిగనున్నారు. దీనికి గాను రవితేజ పేరు. ప్రధానంగా వినిపిస్తోంది. దిల్. రాజు నిర్మాతగా తెరకెక్కనున్న ఈ సినిమాకి సంబంధించి నిర్మాణ వర్గాల నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

